

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

# అభివృద్ధి వైపే.. ప్రజల చూపు

- బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నందికొండ, నవంబర్ 11: రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వైపే ప్రజలు చూస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శనివారం నందికొండ హిల్ కాలనీ లోని తమ నివాసంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోయేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి చేయని కాంగ్రెస్ నాయకులను ప్రజలు తిరస్కరిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. మాజీ అప్కాబ్ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, చైర్‌పర్సన్ కర్న అనుషాశతర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కర్న బ్రహ్మానందరెడ్డి, వైస్ చైర్మన్ రఘువీర్, పార్టీ టౌన్ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, కార్యదర్శి కృష్ణ, కౌన్సిలర్లు రమేష్‌జీ, మంగ్తానాయక్, నిమ్మల ఇందిరా, నాగశిరీషమోహన్ నాయక్, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ సభకు తరలిన గిరిజన నాయకులు



హైదరాబాద్‌కు తరలివెళ్లిన ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, గిరిజన నాయకులు

త్రిపురారం, నవంబర్ 11: హైదరాబాద్‌లో జరిగిన గిరిజన ఆత్మీయ సమ్మేళనానికి మండల గిరిజన నాయకులు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు శనివారం మండల కేంద్రం నుంచి ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, సర్పంచ్‌లు సుశీల్‌నాయక్, హన్మంతు నాయక్, మంగ్లానాయక్, రాందాసునాయక్, జయరాంనాయక్, ఎంపీటీసీ రవి, పీఏసీఎస్ డైరెక్టర్లు సైదా, లక్మా, బాసిరాం తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# వైభవంగా శివపార్వతుల మాస కల్యాణం

మేళ్లచెర్వు, నవంబర్ 11: మాస శివరాత్రి పురస్కరించుకొని స్థానిక స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల మాస కల్యాణం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ప్రత్యేక వేదిక పైకి చేర్చి ఎదుర్కోళ్లు, యజ్ఞోపవీతధారణ, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలను అర్చకులు శివవిష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మలు శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు. సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ వర్రా వెంకట్‌రెడ్డి, ఈఓ గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలంలో

# ఎమ్మెల్యే సైదిరెడ్డి విస్తృత ప్రచారం

నేరేడుచర్ల, నవంబర్ 11 : కాంగ్రెస్ పార్టీ చెబుతున్న మాయమాటలు నమ్మితే మోసపోయి గోస పడుతామని బీఆర్‌ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రజలకు సూచించారు. తెలంగాణ అభివద్ధి ఆగిపోకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలంటే సీఎంగా కేసీఆర్‌ను, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. శనివారం ఆయన మండలంలోని దిర్శించర్ల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల అభ్యున్నతికి బ్రహ్మాండమైన మ్యానిఫెస్టో తయారు చేశారని, ప్రజలు దీవిస్తే గెలిచిన రెండు మూడు నెలల్లోనే వాటిని అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతీభిక్షం, బీఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేశ్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి మన్సూర్ అలీ, కౌన్సిలర్లు సాయి, బాష, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు చెన్నబోయిన సైదులు, రమేశ్‌బాబు, మాగంటి సైదులు, సైదా, శ్రీను పాల్గొన్నారు.

# నెరవేరిన సొంతింటి కల

- ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌లో ఉన్నవారికే దక్కిన గృహాలు
- పట్టాలు ఇచ్చి మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



సాగర్‌లో ఇంటింటికి తిరిగి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్(ఫైల్)

హాలియా, నవంబర్11: నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజల సొంతింటి కల నెరవేరింది. తాము నివా సం ఉంటున్న ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్ తమకే కేటాయించాలంటూ 50ఏండ్లుగా అనేక మార్లు గత ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. గత అసెంబ్లీలో ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ఎన్‌ఎస్‌పీ క్వా ర్టర్స్ ప్రజల సమస్యను పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు హామీని అమలు చేశారు. సాగర్ ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌లో ఉంటున్న వారికే ఇంటిని రెగ్యులర్ చేయాలని అధికారుకు సీఎం కేసీఆర్ ఆదేశించారు. జీవో 58, 59ల కింద దరఖాస్తు చేసుకున్న వారికి రెండు మాసాల క్రితం ఎమ్మెల్యే ఇంటింటికెళ్లి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశా రు. దీంతో సాగర్ ప్రజల్లో ఆనందం నెలకొన్నది. కిరాయి కష్టాలను తీర్చిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని చెబుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది.

### 1950లో క్వార్టర్స్ నిర్మాణం

1950లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇక్కడ పనిచేసే సిబ్బంది ఇక్కడే నివాసం ఉండేలా క్వార్టర్స్‌ను నిర్మించారు. ఎన్‌ఎస్‌పీ అవసరాల మేరకు సాగర్ హిల్‌కాలనీ, పైలాన్ కాలనీల్లో మొత్తంగా 4వేల క్వార్టర్స్ నిర్మాణం చేశారు. నాగార్జున సాగర్ ప్రాజె క్టు నిర్మాణం మొదలు నిర్వహణలో పాలుపంచుకున్న కూలీలు, అధికారులు అంతా ఇక్కడే నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. 50 ఏళ్లగా ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారు, తమకే ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్ ఫ్రీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో 1984 ఎన్టీఆర్, 2004లో వైఎస్సార్, సీ, డీ, ఈ రకం క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారికి రూ.200కే హాక్కుపత్రం ఇచ్చారు. కానీ ఎవ్వరికి రిజిస్ట్రేషన్ చేయలేదు. గతంలో హాక్కుపత్రం ఇచ్చిన క్వార్టర్స్ పోనూ ఇప్పటికి ప్రభుత్వం వద్ద ఏ, బీ, ఏఈ, ఈఈ రకానికి చెందిన 1468 క్వార్టర్స్ ఉన్నాయి.

### 20 ఏండ్లు మోసం చేసిన కాంగ్రెస్

ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న పేదలకు 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. తమకు ఓటేస్తే క్వార్టర్స్‌ను రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి ఆ పార్టీ నాయకులు ఓట్లు వేయించుకున్నారే తప్పా పేదలకు న్యాయం చేయలేదు. ఎన్నికల వేళ రావడం మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గెలవడం పరిపాటిగా మారింది. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌ను రెగ్యులరైజ్ చేసిండు అని ప్రజలు చెబుతున్నారు.

### పలు కారణాలతో పట్టాల పంపిణీ ఆలస్యం

సీఎం కేసీఆర్ హామీల అమలులో భాగంగా 2019లోనే సాగర్ ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారందరికీ పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే 2020లో కరోనా, 2021 ఎమ్మెల్యేగా ఉన్న నోముల నర్సింహ్మయ్య అకాల మరణంతో ఇండ్ల పట్టాల పంపిణీ కాస్త ఆలస్యమైంది. 2021 అసెంబ్లీ ఉప ఎన్నికల అనంతరం ఇక్కడి ప్రజలకు ఇచ్చిన మేరకు ఎన్‌ఎస్‌పీ క్వార్టర్స్‌ను రెగ్యూలరైజ్ చేయడంతో పాటు పట్టాలను పంపిణీ చేయడంతో సాగర్ ప్రజల్లో ఆనందం నెలకొన్నది. బీఆర్‌ఎస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అంటున్నారు.

### మరింత అభివృద్ధి చేస్తా



నందికొండ మున్సిపాలిటీలోఅభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభు త్వం రూ.77 కోట్లను విడుదల చేసింది. ప్రస్తుతం నాగార్జున సాగర్‌లో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీఎం కేసీఆర్, మంత్రులు జగదీశ్‌రెడ్డి, కేటీఆర్‌ల సహకారంతో నందికొండ మున్సిపాలిటీని మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. అభివృద్ధి కోసం ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీతో కలసి రావాలి.

**నోముల భగత్, ఎమ్మెల్యే, నాగార్జునసాగర్**

### బీఆర్‌ఎస్ గెలుపుతోనే అభివృద్ధి



నాగార్జునసాగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుతోనే నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి బాట పట్టింది. సాగర్‌ను సీఎం కేసీఆర్ మున్సిపాలిటీ చేసిం డ్రు. ఏ నాయకుడు చేయని కృషి మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే భగతన్న చే సిండ్రు. బీఆర్‌ఎస్‌కి, కేసీఆర్‌కు రుణపడి ఉం టా.

**ఆవులదొడ్డి రాహుల్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు, హిల్‌కాలనీ**

# విద్యుదాఘాతంతో లైన్‌మెన్ మృతి

మిర్యాలగూడ రూరల్, నవంబర్11: మండలంలోని అవంతీపురం సబ్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి తలెత్తిన సాకేంతిక సమస్యను సరి చేస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై లైన్‌మెన్ కట్టా రామారావు(52) మృతి చెందాడు. రూరల్ ఎస్‌ఐ దోరెపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన రామారావు రెండు సంవత్సరాలుగా అవంతీపురం విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి సబ్‌స్టేషన్‌లో ఇండస్ట్రియల్ ఫీడల్ బ్రేక్‌డౌన్ కావడంతో సమస్యను గుర్తించిన లైన్‌మన్ రామారావు సవరిస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. తోటి ఉద్యోగులు వెంటనే చికిత్సనిమిత్తం 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా దావాఖానాకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ప్రమాదానికి కారణాలను విశ్లేషిస్తున్నట్లు మిర్యాలగూడ ట్రాన్స్‌కో డీఈ ఐతగోని వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుతోనే

# మిర్యాలగూడ అభివృద్ధి

- బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి



మొల్కపట్నంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, నవంబర్ 11: స్వరాష్ట్రంలో పది సంవత్సరాలుగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకే దక్కిందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ఆయనకు మరో అవకాశం కల్పించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఆయన బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. 6వ వార్డు సభ్యుడు బొమ్మగాని సైదులు, నాయకులు వి.బాలయ్య, వెంకటరమణ, ఎస్.సైదులు, నవీన్, ఎం.శేఖర్, యాదగిరి, ఈ.దేవేందర్, శ్రీను పాల్గొన్నారు.